بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 39

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly

BADAR

Qadian

TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

01 డిసంబర్ 2016, 30 సఫర్ 1438 హి.ఖ, 01 ఫతహ్ 1395, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

**ఒక దైవ అవతార పురుషుడిని వ్యతిరేకులు వారికి నచ్చిన విధముగా బాధ పెట్టి, ఇష్టము వచ్చినట్లుగా వ్రాతలు వ్రాసి ఆకాశం క్రింద ఒక పెద్ద పొరపాటు చేసారు. హజ్రత్ యూసుఫ్ కాలంలో కూడ ఫిర్‌అవ్‌ను కూడ సత్య సప్నాలు వచ్చాయి. అనేక అవిశ్వాసులకు కూడ సత్య స్వప్నములు వచ్చేవి. దేవుని అవతారులు అనేక రహస్య విషయాలను బహిర్గతము చేయు విజ్ఞానం ద్వారా, ఒక ప్రత్యేక అనుగ్రహము ద్వార గుర్తించ బడుతారు గాని ఒకటి రెండు స్వప్నాల వలన మాత్రము కాదు.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

విచారించదగిన విషయమేమనగా, అల్లాహ్ తాలా స్పష్టముగా చూపిన నిదర్శనముల నుండి కూడ వారు ఎలాంటి ప్రయోజనం పొందలేక పోయారు. వారికి అర్థం కాని నిదర్శనాలను పట్టుకొని ఆరోపణలు చేయసాగిరి. అందులనే నాకు తెలిసినది ఏమనగా ఈ విషయంలో దైవ నిర్ణయం త్వరలోనే వెలువడును. ఒక దైవ అవతార పురుషుడిని వ్యతిరేకులు వారికి నచ్చిన విధముగా బాధ పెట్టి, ఇష్టము వచ్చినట్లుగా వ్రాతలు వ్రాసి ఆకాశం క్రింద ఒక పెద్ద పొరపాటు చేసారు. అన్నింటికన్న ఆశ్చర్యకర విషయమేమనగా అబ్దుల్ హాఖీం ఖాన్ తన పుస్తకం జికరుల్ హాఖీం పుట 45 లో నా గూర్చి ఈ విధముగా వ్రాసెను. " మీ వలన నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. మీరు మసీహ్ రూపంనకు ప్రతి రూపమని నా విశ్వాసం. మీరే మసీహ్, మీరే ప్రవక్తలకు ప్రతి రూపం." మరల తన పుస్తకములోని పుట 12 లోని 15 నుండి 20 వ వరస వరకు నా సత్యమును స్వీకరించుచు సిరా కలంతో ఇలా వ్రాసి యున్నది. " మా పిన్నాన కుమారుడైన మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ భేగ్ హుజూర్ గారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు. ఒకవేళ అతడు తన వ్యతిరేకతనే కొనసాగిస్తున్నచో అతడు తప్పక ప్లేగ్ వ్యాదితో మరణించునని అతనిని గూర్చి నాకు ఒకసారి స్వప్నంలో తెల్పబడినది. అంతేగాకా అతని నివాసము కూడ పట్టణం చివర ఆరుబయట ఏర్పాటు చేయడమైనది. ఈ స్వప్నమును గూర్చి నేను అతని సోదరునికి, అతని పిన్నాన్నకు, అతని బందు మిత్రులకు కూడ తెల్పినాను. చివరికి ఒక సంవత్సరము తరువాత అతను ప్లేగ్ వ్యాదితోనే మరణించెను." (అబ్దుల్ హాఖీం ఖాన్ సంచిక జిక్‌రుల్ హాఖీం పుట 12ను చూడండి). ఇప్పుడు పరిశీలించండి. ఒకవైపు ఈ వ్యక్తి నేను మసీహ్ మౌవూద్ నని విశ్వసించుచున్నాడు. అంతేగాక నా సత్యమును అంగీకరిస్తూ తనకు వచ్చిన ఒక స్వప్నంను కూడ వివరించడం జరిగినది, అది కూడ పూర్తి గావించబడినది.

మరల ఆ పుస్తకము చివరిలోనే, మరియు అతని మరో పుస్తకమైన మసీహ్ దజ్జాల్‌లో నా పేరు దజ్జాలని, షైతాన్ అని, నేనొక మోసగాడినని, కపటుడినని, అసత్యుడినని పేర్కొనడం జరిగినది. ఆశ్చర్య కరమైన మరో విషయమేమనగా ఈ వివాదస్పద విషయాలను రోజులలో కాకుండ కొంత సమయం లోనే వెను వెంటనే తన పుస్తకాలలో వ్రాయడం జరిగినది. ఒక చోట నన్ను మసీహ్ మౌవూద్ అని స్వీకరిస్తూ, నా సత్యత కోసం ఒక స్వప్నంను కూడ వినిపించెను. కాని వెంటనే మరో చోట మోసగాడు, అసత్య వంతుడని వ్రాయడం జరిగినది. అతడు ఇలా ఎందుకు వ్రాసాడనే బాధ నాకు లేదు, కాని ప్రతి ఒక్కరు అతని చంచల మనస్థత్వంను గూర్చి అర్థం చేసుకోగలరు. ఒక స్పష్టమైన విభేధమును అతడు తన రచనలో వ్రాసెను. ఒక వైపు నన్ను మసీహ్ మౌవూద్‌గా విశ్వసిస్తూ, నా సత్యత కొరకు తరువాత కాలంలో పూర్తిగావించ బడిన ఒక స్వప్నమును కూడ పేర్కొని, మరో వైపు నన్ను అవిశ్వాసులందరికి పెద్ద అవిశ్వాసుడినని పేర్కొనడం జరిగినది. దీనిని మించిన విభేధము మరెక్కడైన ఉంటుందా?. ఏ లోపాలను అతడు నావని పేర్కొన్నాడో, వాటిని గూర్చి అతడు ఒక్కసారి ఆలోచించాలి, స్వప్నం ద్వారా నా సత్య నిరూపణ అయిన తరువాత, అతడు నా సత్యతను స్వీకరించిన తరువాత, నా సత్య నిరూపణ కోసం అల్లాహ్ తాలా హుస్సేన్ భేగ్‌ను ప్లేగ్ వ్యాది ద్వారా అంతమొందించెను. అలాంటప్పుడు 1, ఒక మోసగాడి కోసం అల్లాహ్ తాలా ఒకరిని ఎందుకు హతమార్చును. 20 సంవత్సరాల తరువాత గుర్తుకొచ్చిన ఆ లోపాలు అతనికి ఆ సమయంలో గుర్తుకు రాలేదా?2, నాకు దేయ్యపు స్వప్నం వచ్చి ఉండవచ్చును అని తెల్పి అతడు తప్పించుకోలేడు. ఇది దెయ్యపు స్వప్నమని ఎలా నమ్మగలము?. ఎందుకనగా అతని స్వభావ రీత్య అతనికి దెయ్యపు స్వప్నము వచ్చి ఉండవచ్చు, లేదా దెయ్యపు దైవవాణి అంది ఉండవచ్చు3, కాని ఈ స్వప్పమును మేము ఎలా దెయ్యపు స్వప్నమని అంగీకరించగలము. ఒకరిని హతమార్చే శక్తి దెయ్యానికి ఎక్కడ ఉంది?. ఆc నా వ్యతిరేకతలో నేడు అతనికి వచ్చే స్వప్నాలను, వాణిలను దెయ్యానికి సంబంధించినవని విశ్వసించవచ్చును. ఎందుకనగా వాటిలో దైవ చిహ్నాలు ఏవి లేవు. కావున అతడు దెయ్యము నుండి దూరం ఉ ండుటకు ప్రయత్నించాలి.

1) అతడు ముహ్మద్ హుస్సేన్ భేగ్ సమాది వద్దకు వెళ్ళి రోదిస్తూ, ఓ సోదరుడా! నీవు తిరస్కరించుటలో సత్యవంతునిగా నిలిచావు, నేను అసత్యవంతునిగా నిలిచాను. నా పాపాలను క్షమించు. అల్లాహ్ తాలా ఒక అసత్యవంతుని, ఒక మోసకారుడి కొరకు నీకు ఎందుకు మరణం ఇచ్చినాడో తెలుసుకొని నాకు సమాధానం తెలుపుమని వేడుకోవడం తప్ప ఇప్పుడు అబ్దుల్ హాఖీం చేయవలసిన పని ఏమిలేదు.

2)ఒక వ్యక్తి 20 సంవత్సరముల వరకు తన ఉపన్యాసములో, తన రచనలలో నా సత్యతను నిరూపించుతు, వ్యతిరేకులతో పోరాడుతు ఉంటు ఇప్పుడు 20 సంవత్సరాల తరువాత ఇతరులకు తానే సమాధానం ఇస్తూ వారు చూపిన లోపాలను రద్దు చేసేవానికి అందులో ఏ క్రొత్త విషయం అర్థమైనదని మరల వాటినే లోపాలుగా చూపుచున్నాడో ఒక్కసారి క్షుణ్ణంగా పరిశీలించాలి.

3) స్వయంగా ముహమ్మద్ హుస్సేన్ భేగ్ మరణ స్వప్నంను చూసి, ఆ స్వప్నంనకు అనుగుణంగానే అతని మరణం జరిగినప్పటికి నేడు దానిని దెయ్యపు స్వప్నంగా చిత్రీకరించడంను చూసినచో అబ్దుల్ హాఖీం ఖాన్ చంచల మనస్థత్వంనకు మరో నిదర్శనం లభించును. ఒక స్వప్నంను కాలం నిజము చేసినప్పుడు, తాను దైవం నుండేనని ఆ స్వప్నం సాక్ష్యమిచ్చినప్పుడు అది ఎలా అసత్య స్వప్నమగును?. తీవ్రమైన వ్యతిరేకత అతని వివేకాన్ని నాశానం చేసినట్లు తెలుస్తుంది. తమ సత్యాన్ని నిరూపించుకోకుండా, గతంలో వచ్చిన స్వప్నాలకు భిన్నంగా నేడు వచ్చే స్వప్నాలే అసత్యమైనవి, వాంచల కనుగుణమైనవి. గతంలో వచ్చిన స్వప్నాలలో దేయ్యపు ప్రమేయం ఏ మాత్రం లేదు. ఎందుకనగా ఆ స్వప్నాలు తమ ఘనతతో పూర్తి కావడంను మనము చూసాము. మరియు జీవం నిచ్చుట, మరణం నిచ్చుట దైవ కార్యము, అందులో దెయ్యానికి ఏ మాత్రం ప్రమేయం లేదు. కాని ఆ సత్య స్వప్నాల వలన అబ్దుల్ హాఖీం ఖాన్ గొప్పతం ఏమి బహిర్గతము కాదు. ఎందుకనగా హజ్రత్ యూసుఫ్ కాలంలో కూడ ఫిర్‌అవ్‌ను కూడ సత్య సప్నాలు వచ్చాయి. అనేక అవిశ్వాసులకు కూడ సత్య స్వప్నములు వచ్చేవి. దేవుని అవతారులు అనేక రహస్య విషయాలను బహిర్గతము చేయు విజ్ఞానం ద్వారా, ఒక ప్రత్యేక అనుగ్రహము ద్వార గుర్తించ బడుతారు గాని ఒకటి రెండు స్వప్నాల వలన మాత్రము కాదు.

**(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 190-192)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం: -**

నా బైఅత్ పరంపరలో భాగస్వాములైన ఓ మిత్రులారా! అల్లాహ్ తాలా తన ప్రీతిని పొందు మార్గములను అనుసరించు భాగ్యము మీకు, మాకు అనుగ్రహించుగాక! నేడు మీరు అల్ప సంఖ్యాకులు మరియు చిన్న చూపుకు గురవుతున్నారు. అంతేగాకా అల్లాహ్ యొక్క ప్రాచీన విధానమును అనుసరించి మీపై ఒక పరీక్ష సమయం గడుచుచన్నది. మీరు మార్గ భ్రష్టులు కావలెనని నలుదిక్కుల నుండి ప్రయత్నములు కొనసాగుచున్నవి. మరియు మీరు అన్ని విధాలుగా హింసించబడుదురు. మరియు అనేక దూషణలను వినవలసి వచ్చును. తమ మాటల ద్వారా, చేతల ద్వారా మిమ్ములను బాధించు ప్రతి ఒక్కరు ఇస్లాంకు సహాయం అందించుచున్నానని భావించుకొనును. మరియు దైవం నుండి కూడ కొన్ని పరీక్షలు నిర్వహించబడును. తద్వారా మీరు అన్ని విధాలుగా పరీక్షించబడుదురు. కావున నేడే ఈ విషయాలను గ్రహించుకొనుము, మీ పస లేని సంబాషణల ద్వారా, లేదా అపహాస్యంనకు ప్రతిచర్యగా అపహసించుట లేదా దూషణలకు ప్రతికూలముగా దూషించుట వంటి చర్యలు మీ ఆధిక్యతకు, మరియు విజయమునకు దొహదపడు మార్గములు కావు అను విషయంను మీరు ఇప్పుడే తెలుసుకొనుము. ఎందుకనగా ఒకవేళ మీరు ఈ మార్గమునే ఎంచుకొన్నచో మీ హృదయాలు కఠినమగును. అప్పుడు మీరు కేవలం మాటలకే పరిమిత మగుదురు. ఈ చర్యలను అల్లాహ్ తాలా అయిష్టపడును. మరియు అసహ్యపు దృష్టితో చూచును. కావున మీరు అల్లాహ్ మరియు అతని దాసుల ఇరు శాపములను తమపై ఏకం చేసుకొనకుము.

నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ప్రజల శాప నార్ధములు దేవుని శాపనార్ధములతో కలియనిచో అవి మనలను ఏమియు చేయలేవు, మరియు దైవము మనలను నాశనం చేయదలచనిచో మనలను మరెవరు నాశనం చేయలేరు. కాని అతడే మన శత్రువైనచో ఇతరులెవరు కూడ మనకు ఆశ్రయం కల్పించలేరు. మనము ఎలా అతనిని సంతృప్తి పర్చగలము?, మరియు అతడు ఎలా మనతో మమేక మగును ? అనే ఆలోచనకు సమాధానముగా అతను పదే, పదే దైవభీతినే నాకు సూచించు చున్నాడు. అందుకే నా ప్రియమైన సోదరులారా! ప్రయత్నమును కొనసాగించుము తద్వారా మీరు పవిత్రులుగా గుర్తింపబడుదురు. ఆచరణ లేకుండ కేవలం మాటలతో ముడిబడినచో అది నిష్ప్రయోజనమే. స్వచ్ఛత లేనిదే స్వీకరణ సాధ్యము కాదు. కావున నష్టాలను కల్గించే పనులన్నింటిని విడనాడి దైవం వైపునకు పాదం మోపడమే దైవభీతి. పరిత్యాగపు సూక్ష్మంశాలలో కూడ పక్షపాతమును చూపకుము. ప్రథమముగా నీ హృదయం లో వినయము, పవిత్రత, స్వచ్ఛతను ఉత్పన్నము చేసుకొనుము. మరియు మీ హృదయాలలో స్వచ్ఛమైన శాంతి స్వభావంను, సహనశీలతను, దీనత్వంను ఏర్పర్చుకొనుము. ఎందుకనగా ప్రతి మంచి, చెడులు మెదట హృదయంలోనే ఉద్భవిస్తాయి. నీ హృదయం చెడు నుండి పరిశుభ్రమైనచో నీ వచనములు, ఇదే విధముగా నీ కళ్ళు, మరియు నీ అవయవములన్నియు కూడ చెడు నుండి పావన మగును. తేజస్సు అయిన అంధాకారమైన ప్రథమముగా హృదయంలోనే జనిస్తాయి. తదపరి నెమ్మదిగా శరీర అవయవము లన్నింటిని ఆవహించుకొనును. కావున మీ హృదయాలను ఎల్లప్పుడు పరిశీలించుకొనుము. ఏ విధముగానైతే తమలపాకులు వేసుకునే వ్యక్తులు పదే పదే తమలపు ఆకును పరిశీలిస్తు చెడిన అంచులను వేరు చేసి విసిరి వేయునట్లు, మీరు కూడ మీ హృదయపు గుప్త అలోచనలను, గుప్త అలవాట్లను, గుప్త ఉద్రేకములను, గుప్త నేర్పరితనమును మీ దృష్టిలోకి తెచ్చుకొని వాటిలోని ఏ ఆలోచనలను, ఏ అలవాట్లను, ఏ ఉద్రేకములను చెడుగా భావించుదురో వాటిని తొలగించి బయటకు విసిరి వేయుము. అలా కానిచో అవి నీ హృదయము నంతయు అపవిత్రము చేయగా చివరికి నీవే బయటకు విసిరివేయ బడుదువు.

అందు కొరకే ప్రయత్నములను కొనసాగించుము. మరియు నీ హృదయపు మంచి అలోచనలు, మంచి ఉద్దేశములు, మంచి ఉద్రేకములు, మంచి కోరికలు, మంచి భావములు నీ అవయవములు మరియు నీ శక్తి సామర్థ్యము లన్నింటి ద్వారా పరిపూర్ణము చెంది బహిర్గతమొనర్చుటకు అల్లాహ్ తాలాతో శక్తిని ధైర్యాన్ని అర్జించుము. తద్వారా నీ సత్కార్యములన్ని పరిపూర్ణ స్థాయికి చేరుకొనును. ఎందుకనగా ఏదైన ఆలోచన హృదయములో కల్గినచో, అది హృదయంలోనే దాగినచో అది నీకు ఎలాంటి స్థాయిని సమకూర్చదు. అందుకే దేవుని ఘనతను మదిలో నిల్పుకొనవలెయును. మరియు అతని ప్రతాపంను కళ్ళముందుంచు కొనవలెయును. మరల గుర్తుంచు కొనుము పవిత్ర ఖుర్‌ఆన్‌లో 500 లకు పైగా ఆజ్ఞలు గలవు. మరియు అతను మీ ప్రతి అవయవములకు, శక్తులన్నింటికి, రూపురేఖలన్నింటికి, పరిస్థితులన్నింటికి, అన్ని వయస్సుల వారికి, ప్రతి ఒక్క అవగాహనకు, ప్రతి ఒక్క వ్యక్తిత్వానికి, ప్రతి నడవడికకు, మరియు వ్యక్తిగతంగా, వ్యక్తుల పరంగా ఒక్కొక్క తేజస్సును ఆమంత్రణము చేయడమైనది. కావున నీవు దైవానికి కృతజ్ఞతలు తెల్పుకొనుచు ఆ ఆహ్వానమును స్వీకరించుము. ఎన్ని రకముల అహారమును నీకై తయారు చేయించడం జరిగినదో వాటన్నింటిని భుజించుము. వాటి నుండి ప్రయోజనం పొందుము. ఏ ఒక్క వ్యక్తి కూడ ఆ ఆజ్ఞలన్నింటిలో నుండి ఒక్కదానినైన విడిచినచో అతడు న్యాయ నిర్ణయ దినమున తప్పక సమాధానము ఇవ్వ వలసి యుండునని నేను నిజముగా తెల్పుచున్నాను.

ఒక వేళ మీరు విముక్తిని కోరుకున్నచో ఈ ప్రియమైన ధర్మాన్ని స్వీకరించుము. మరియు వినయంతో ఖుర్‌ఆన్ యొక్క భారంను మ్రోయుటకు సిద్దపడుము. ఎందుకనగా దుష్టుడు నాశనమగును. అవిధేయులు నరకంలో పడవేయబడుదురు. అందు కొరకే ఎవరైతే దీనంగా తన మెడలను వంచెదరో వారు మృత్యువు నుండి విముక్తి పొందెదరు. ప్రపంచ విలాసాల షరతులతో దైవారాధనలు చేయకుము. ఇలాంటి ఆలోచనలు కలవారు నూతిలో పడుదురు. కేవలం నీపై నీ సృష్టికర్త యొక్క ఉపకారం ఉన్నందున నీవు అతనిని ఆరాధించుము. సేవించుటయే జీవిత పరమార్థమై, మీ సత్కార్యములన్నియు కేవలం సత్యమోహనుడి, మరియు నిత్యఉదారసీనుడి ప్రీతిని పొందుటకై ఉండవలెను. అలా కాకుండ అంతకన్న తక్కువ అలోచనలు కల్గినచో అది తడబాటుకు చోటు.

(ఇజా అవ్‌హాం రుహాని ఖజాయిన్, సంపుటి 3, పుట 546-548)

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

122 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గ దర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యి ఖాదియాన్)*

## జుమా ప్రసంగము

కేవలం పిల్లలను అంకితము చేయడంతోనే తల్లిదండ్రుల బాధ్యత నెరవేరదు, వాస్తవానికి గతంలో కన్న అధికంగా బాధ్యతలు పెరుగును. నిస్సందేహముగా ఒక అహ్మది బాలుని సంస్కరణ బాధ్యత వారి తల్లిదండ్రుల పైనే ఉండును.

"ఒకవేళ మేము జమాఅత్ కొరకు తమను తాము అంకితము చేసుకొని జీవితమంతయు జమాఅత్‌కు సేవ చేసినచో మా తల్లి దండ్రులకు ఏ విధముగా ఆర్థిక పరంగా, బాహ్యముగా సహాయము నందించగలము? అని నన్ను ప్రశ్నించెను. మేము నిన్ను జమాఅత్‌కు అంకితము చేసినాము, నీవు మా వద్ద జమాఅత్ న్యాసమని, ఇతర సోదర సోదరీమణులు మాకు సేవలందిస్తారు, మాకు సహాయము నందించెదరు నీవు కేవలం వర్తమాన ఖలీఫా గారికి తనను తాను అంకితము చేసుకొనుము, వారి ఆదేశాలను తూచ తప్పక పాటించుము అని ఆ బాలునికి బాల్యము నుండే వారి తల్లిదండ్రులు తెలుపవలెను.

నేను ముందు తెల్పినట్లుగా ప్రాపంచిక విద్యనభ్యసిస్తున్న తరుణంలో స్వీయ నిర్ణయాలు తీసుకోకుండా మేము ఏ కోర్సులను ఎంచుకోవాలని జమాఅత్ పదవి దారులను అడిగి తెలుసుకోండి. కోర్సులను ఎంచుకొనుటకు ముందు వఖ్ఫెనౌ బాలురు జామియాలో ప్రవేశం పొంది ముబల్లిఘ్ లేదా మురబ్బి అవుటకు మొదటి ప్రాధాన్యత నివ్వవలెనని నేను గతంలోనే తెల్పినాను.

వాఖ్ఫీనే నౌ తమ త్యాగ ప్రామాణికములను పెంచుకున్నట్లు తమ ప్రార్థనల ప్రామాణికమును కూడ పెంచుకోవలెను. తమ విశ్వసనీయత ప్రామాణికమును పెంచుకోవలెను. తమ తల్లిదండ్రుల ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు తమ ప్రతిభను, సామర్థ్యములను శక్తి మేరకు వినియోగించుటకు ప్రయత్నించవలెను. ధర్మ ఔన్నత్యము కొరకు సేవ చేయవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహించును. ఫలితము నొసంగకుండా వీడడు.

తమ సంతానము జమాఅత్ వ్యవస్థతో ముడిపడి యుండాలని భావించే ప్రతి అహ్మదీ తల్లి దండ్రులకు తెలుపుచున్నాను. తమ గృహాలను అహ్మదీ గృహాలుగా మార్చుకొనుము. ప్రాపంచీకుల గృహములుగా మార్చకుము. అలా కానిచో భావితరాలు ప్రాపంచిక సాధనలో తలమునకలై అహ్మదియ్యత్ నుండి దూరమవడమే గాకా అల్లాహ్ నుండి కూడ దూరమవుతు, తమ ఇహ, పర లోకములను రెండింటిని నాశనము చేసుకొన్న వారగుదురు.

అల్లాహ్ తాలా మనందరికి ఈ ఉపదేశాలను అనుసరించు భాగ్యమును కల్పించును గాక!, మనము మన సంతానము సత్కార్యములను, దైవభక్తిని పెంచుకొను వారమగుదుము గాక!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును పూర్తి చేయు భాగ్యమును ప్రసాదించును గాకా!. (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 28 అక్టోబర్ 2016 ( 28 ఇఖా 1395 హి.షు) తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా కృపానుసారం జమాఅత్ సభ్యులు తమ పిల్లలను దైవ మార్గములో అంకితం చేయుటవైపు శ్రద్ధ చూపుచున్నారు. నాకు ప్రతి రోజు ఇందుకై వారి తల్లిదండ్రుల నుండి ఉత్తరములు అందుచున్నవి. గత కొన్ని రోజులుగా తమ పిల్లలను వఖ్ఫె నౌ లో చేర్చాలని క్రమం తప్పకుండా 20 నుండి 25 వరకు ఉత్తరములు అందుచున్నవి. హజ్రత్ నాలుగవ ఖలీఫా గారు ఇలా దైవ మార్గములో అంకితము కొరకు పిలుపు నిచ్చిన రోజులలో ఆ పథకం తాత్కాలికంగానే కొనసాగినది. కాని ఆ తరువాత రోజులలో ఆ పథకంను శాశ్వతము చేసిరి. ఫలితముగా అన్ని దేశాలలోని జమాఅత్ సభ్యులు, ప్రత్యేకించి తల్లులు ఈ పథకమును విజయవంతము చేయుటకు ముందుకు వచ్చినారు. గత 12, 13 సంవత్సరాల క్రితం వరకు తల్లిదండ్రులు చూపిన శ్రద్ధ వలన వీరి సంఖ్య కేవలం 28000 వరకు మాత్రమే ఉండేది. కాని అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేడు ఆ సంఖ్య 61,000 వరకు చేరినది. వీరిలో 36 వేల కన్న అధికులు బాలలు కాగా, మిగిలిన వారు బాలికలు. అనగా సమయము గడుస్తున్న కొద్ది తమ పిల్లలు జన్మించక ముందే దైవ మార్గములో అంకితము చేయాలనే స్ఫూర్తి రోజు రోజుకు మన జమాఅత్ సభ్యులలో పెరుగుచున్నది.

కాని కేవలం పిల్లలను అంకితము చేయడంతోనే తల్లిదండ్రుల బాధ్యత నెరవేరదు, వాస్తవానికి గతంలో కన్న అధికంగా బాధ్యతలు పెరుగును. నిస్సందేహముగా ఒక అహ్మది బాలుని సంస్కరణ బాధ్యత వారి తల్లిదండ్రుల పైనే ఉండును. వారి పిల్లలు ప్రాపంచికముగా, విద్యా పరంగా ఎదగాలని, సంస్కరించ బడాలని, ధార్మిక బోధనను అవలంభించాలని ధార్మిక అవగాహన కల్గిన తల్లిదండ్రులు కోరుకుంటారు. కాని ప్రతి అహ్మది బాలురు, ప్రత్యేకించి వఖ్ఫెనౌ బాలురు వారి వద్ద జమాఅత్ న్యాసమని గుర్తుంచుకోవాలి. ఎందుకనగా మాకు పుట్టబోవుచున్న బాలుడు లేదా బాలికను అల్లాహ్ తాలా, అతని ధర్మము కొరకు మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని లక్ష్యమును ఛేదించుటకు అనగా మార్గ దర్శనము సంపూర్ణము చేయుటకు, ఇస్లాం బోధనను ప్రపంచములో వ్యాపింప జేయు లక్ష్యమును, అల్లాహ్ తాలా హక్కులను చెల్లించుట వైపు ప్రపంచమునకు దృష్టి కల్గించే లక్ష్యము కొరకు జన్మించక ముందే మేము సమర్పిచుచున్నామని తల్లి దండ్రులు ప్రతిజ్ఞ చేస్తారు కావున వారి సంస్కరణ, వారి ధార్మిక , ప్రాపంచిక బోధన గూర్చి ప్రత్యేక శ్రద్ద చూపి వారిని ఉత్తములుగా తీర్చిదిద్ది జమాఅత్‌కు అందించుట తల్లిదండ్రుల బాధ్యత.

కావున ఇది కేవలం సామాన్యమైన బాధ్యత కాదు. వఖ్ఫె నౌ తల్లిదండ్రులు ప్రత్యేకంగా తల్లులు తమ పిల్లలను జన్మించక ముందే అల్లాహ్ తాలాతో ఒక ప్రతిజ్ఞ చేయుచు అతని మార్గంలో సమర్పించుదురు. అంతేగాకా హజ్రత్ మర్యమ్ గారి తల్లి వలె మేము అల్లాహ్ తాలాతో ప్రతిజ్ఞ చేయుచు తమ పిల్లలను వఖ్ఫె నౌ పథకంలో ప్రవేశ పెట్టుచున్నామని వర్తమాన ఖలీఫాకు ఇట్లు వ్రాయుదురు. "**రబ్బి ఇన్ని నజర్తు లక మా ఫి బతిని ముహర్రరన్ ఫతకబ్బల్ మిన్ని ఇన్నక సమీఉల్ అలీమ్**" (ఆలే ఇమ్రాన్:36) అనగా ఓ నా పోషకుడా! నా గర్భములో ఉన్నదానిని నేను నీ కొరకు సమర్పించుచున్నాను. బాలుడా లేకా బాలికా అనునది నాకు తెలియదు. వారు ఎవరైనను ధార్మిక సేవకులుగా కావాలని నా కోరిక, నా దుఆ. **ఫతకబ్బల్ మిన్ని** నా ఈ కోరికను, దుఆను, ఈ సంతానాన్ని ఆమోదించుము. **ఇన్నక అంతల్ సమీ ఉల్ అలీమ్** నిశ్చయముగా నీవు సర్వ శ్రావణ సమర్ధుడవు, సర్వజ్ఞుడవు. తన పిల్లలను వఖ్ఫె నౌలో సమర్పించే సమయమున ఒక తల్లి ఇలా ఆశించును. ఇందులో తండ్రి కూడ పాల్గొనును.

వఖ్ఫె నౌ పథకములో తమ పిల్లలను చేర్చు తల్లులు పై విధముగా దుఆ చేసినప్పుడు తమ ప్రతిజ్ఞను నెరవేర్చుటకు, తమ దుఆలను ఆమోదింప జేసుకొనుటకు తల్లిదండ్రులపై గల బాధ్యతలను వారు తప్పక నెరవేర్చవలెను. వఖ్ఫె నౌ పథకములో తల్లి దండ్రులు తమ పిల్లలను తమ అభిష్టము మేరకే చేర్చుతారు.

పూర్వికుల గాథను ఒక కథగా వినిపించే ఉద్దేశముతో ఈ దుఆను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో భద్రపర్చలేదు. అల్లాహ్ తాలాకు ఈ దుఆ ఎంతగా నచ్చినదనగా భవిష్యత్తులో రాబోవు తల్లులు కూడ ఈ దుఆ చేసి తమ పిల్లలను ధర్మము కొరకు అసాధారణ రీతిలో త్యాగము చేసే విధముగా సిద్దము కావాలని దీనిని భద్ర పరచెను. యదార్థమేమనగా ప్రతి విశ్వాసి ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిత్తునని ప్రతిజ్ఞ చేయును. కాని వఖ్ఫ్ చేయువారు ఈ ప్రామాణికముల శిఖర స్థాయికి చేరవలెను. మీరు సమర్పించ బడినవారు. మీరు కేవలం ధార్మిక సేవ చేయవలెను. ఇదే మీ జీవిత లక్ష్యమని బాల్యము నుండే తల్లిదండ్రులు వారికి తెలుపుచు దుఆ కూడ చేసినచో తాము ధార్మిక సేవలోనే

జీవితమును గడపాలనే ఆలోచనతోనే పిల్లలు పెరుగుతారు. మేము వ్యాపారస్తులము కావాలి, మేము ఆటగాళ్లము కావాలి, మేము ఇతర శాఖలలో పని చేయాలి అనే ఆలోచనలతో పెరుగరు. నేను వఖ్ఫె నౌ బాలురను , నేను ఏ శాఖలో పని చేయాలో నాకు జమాఅత్ యే సూచించవలెను, వర్తమాన ఖలీఫా గారే మేము ఏ శాఖలో పని చేయాలో మాకు సూచించాలని వారు ప్రశ్నించుదురు. అప్పుడే వారు నాకు ఇక ఈ ప్రపంచముతో ఎలాంటి సంబంధము లేదని భావించుకొని, మా జననం కన్న ముందు మా తల్లి చేసిన వాగ్దానమును, దుఆలను మరియు నేను ధార్మికమును సాధించాలనే లక్ష్యముతో మా తల్లి నాకు ఇచ్చిన క్రమ శిక్షణను అల్లాహ్ తాలా సంతోషంగా స్వీకరించి, మెచ్చి ప్రతిఫలమును చేకూర్చినందుకు నేను ఎంతో అదృష్టవంతునిగా భావిస్తున్నాని తెలుపుచు, ఇక నాకు ప్రపంచముతో ఎలాంటి సంబంధము లేనందున నేను నిస్వార్ధముగా, ఎలాంటి ఆపాచన లేకుండా కేవలం ధార్మిక సేవ కొరకే నన్ను నేను సమర్పించుకుంటున్నానని ప్రకటించు కొందురు.

ఈ ప్రకటనను వఖ్ఫెనౌలో పాల్గొన్న బాలురు 15 సంవత్సరాల వయస్సులో తమ వాగ్దానమును తప్పక పున: పరిశీలన చేసుకుంటు ప్రకటించుకోవలెను. ఇందుకు నేను సంబంధిత అధికారులను వఖ్ఫెనౌ బాల బాలికలు 15 సంవత్సరాలు నిండిన తరువాత తమ వఖ్ఫ్‌ను కొనసాగించెదరా? లేదా? లిఖిత పూర్వకముగా సేకరించగలరని సూచించడమైనది. ఆ తరువాత తమ విద్యను పూర్తి చేసుకున్న పిదప 20 లేదా 21 వ సంవత్సరములో జామియాలో చేరని వారందరు మరోసారి తమ వాగ్దానమును పున: పరిశీలించుకొని లిఖిత పూర్వకముగా సంబంధిత కార్యాలయములో జమ చేయవలెను. ఆ తరువాత వారు ఏదేని ఒక శాఖలో స్పెషలైజేషన్ చేయదలచినచో మరల లిఖిత పూర్వకముగా దరఖాస్తు చేసుకోవలెను. ఈ విధముగా వఖ్ఫె నౌ బాలురు ప్రతి నూతన అడుగులో తమ వాగ్దానమును నెరవేర్చెదనని తామ మనస్ఫూర్తిగా లిఖిత పూర్వకముగా సమర్పించుకోవాలి.

నేను గతంలో కూడ అనేక సార్లు ఈ అంశంపై వివరముగా తెలుపడం జరిగినది. మేము తమను తాము సమర్పించుకున్నచో మా ప్రాపంచిక జీవనం ఎలా సాగును? లేదా మేము తల్లి దండ్రులకు ఆర్థికముగా, బాహ్యముగా లేదా మరే విధముగా ఎలా సేవలు చేయగలము? ఎలా సహాయము నందించగలము? అనే ఆలోచనలు వఖ్ఫె నౌ బాలురకు కలుగకూడదు. కొన్ని రోజుల క్రితం నేను వఖ్ఫెనౌ బాలురకు తరగతి తీసుకొనుచున్న సమయంలో ఒక బాలుడు “ఒకవేళ మేము జమాఅత్ కొరకు తమను తాము అంకితము చేసుకొని జీవితమంతయు జమాఅత్‌కు సేవ చేసినచో మా తల్లి దండ్రులకు ఏ విధముగా ఆర్థిక పరంగా, బాహ్యముగా సహాయము నందించగలము? అని నన్ను ప్రశ్నించెను. మేము నిన్ను జమాఅత్‌కు అంకితము చేసినాము, నీవు మా వద్ద జమాఅత్ న్యాసమని, ఇతర సోదర సోదరీమణులు మాకు సేవలందిస్తారు, మాకు సహాయము నందించెదరు నీవు కేవలం వర్తమాన ఖలీఫా గారికి తనను తాను అంకితము చేసుకొనుము, వారి ఆదేశాలను తూచ తప్పక పాటించుము అని ఆ బాలునికి బాల్యము నుండే వారి తల్లిదండ్రులు తెలుపలేదని ఈ ప్రశ్న ద్వారా తెలియుచున్నది.

హజ్రత్ మర్యమ్ దుఆలో **ముహర్రరన్** అనే పదమును ఉపయోగించబడెను. అనగా నేను ఈ పసికందును ప్రాపంచిక ఆలోచనల నుండి పూర్తిగా దూరం చేసానని, కావున వీరు పూర్తిగా ధార్మిక సేవ చేయాలనునదే నా ఆకాంక్ష అని ఆ పదము యొక్క అర్థము.

కావున వీరి తల్లి దండ్రులకు నేను ముఖ్యముగా చెప్పదల్చినది ఏమనగా వఖ్ఫె నౌ అనే నామకరణం ఉన్నంత మాత్రమునే సరిపోదు. వాస్తవానికి వఖ్ఫ్ అనేది చాలా పెద్ద బాధ్యత. వఖ్ఫె నౌ బాలురు యవ్వనంలోకి అడుగిడునంత వరకు తల్లిదండ్రుల బాధ్యత, ఆ తరువాత తమ బాధ్యతలను వారే స్వయంగా నెరవేర్చుకోవలెను. ప్రాపంచిక విద్య నభ్యసించిన కొందరు బాల బాలికలు చాలా ఉత్సాహమును ప్రదర్శిస్తు తమ సేవలను జమాఅత్‌కు అందించడం ప్రారంభిస్తారు, కాని ఆ తరువాత జమాఅత్ అందిస్తున్న అలౌన్స్‌తో తమ జీవనం గడవడం లేదని కొందరు తమ వఖ్ఫ్‌ను రద్దు చేయించుకుంటారు. ఒక ఉన్నత ఆశయ సాధన కొరకు కొంత వరకు తప్పక కష్టించవలసి, కొంత వరకు త్యాగము చేయవలసి వచ్చును. ఈ విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే అర్థమవునట్లు చెప్పినచో, నా తోటి విద్యార్థులు నాతో సమానంగా విద్యనభ్యసించిన వారు నెలకు లక్షలకు లక్షలు సంపాదిస్తున్నారు. నాకు జమాఅత్ ఇచ్చే అలౌన్స్ మొత్తము కూడ వారి ఒక రోజు సంపాదనకు సమానంగా లేదని వారు ఆవేదన చెందుటకు బదులు అల్లాహ్ తాలా నాకు అందించిన స్థానము ప్రపంచ ధనము కన్న ఎంతో గొప్పదని భావించెదురు. ప్రాపంచిక ధనము, వనరుల విషయంలో తన కన్న దిగువ స్థాయి కల్గిన వారిని చూడమని, ఆధ్యాత్మికముగా తన కన్న ఎగువ స్థాయి గల వారిని చూడవలెననే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును మనము చూడవలెను. కావున ప్రాపంచిక పరుగులో ముందుకు వెళ్ళే బదులు ఆధ్యాత్మిక పరుగులో ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించాలి.

(బుఖారి ఖితాబ్ అర్రికాక్, బాబ్ లియంజుర్ ఇలా మన్ హువ అస్ఫలా............హదీస్ సంఖ్య 6490)

కావున వఖ్ఫెనౌ బాలురు తమ విద్యభ్యాసం ముగిసిన తరువాత ప్రాపంచిక పరంగా, ఆర్థిక పరంగా మెరుగొద్దుటకు బదులు ఆధ్యాత్మికముగా అభివృద్ధి చెందుటకు ప్రయత్నించాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదీయులందరి ఆధ్యాత్మిక ప్రామాణికము శిఖర స్థాయిలో ఉండాలని ఆకాంక్షించే వారు. అలాంటప్పుడు ఒక బాలుడు జన్మించక ముందే అతని తల్లి దండ్రులు దుఆలు చేస్తూ అతనిని ధార్మిక సేవ కొరకు అంకితము చేసినప్పుడు ఆ బాలురుల ఆధ్యాత్మిక ప్రామాణిక స్థాయి ఎంతటి ఉన్నత శిఖరాగ్ర స్థాయిలో ఉండాలో ఒక్క సారి ఆలోచించండి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి: “ నా జమాఅత్ సభ్యులనుద్దేశించి నేను ఉపదేశించాలని, వారందరి వరకు నా ఉపదేశమును చేరవేయాలనే నా బాధ్యతను నేను గుర్తెరుగుదును. ఇక ముందు ఎవరైన ఆలకించదలచినను, ఆలకించ దలచకున్నను నేను తెల్పు విషయమేమనగా ఒకవేళ ఎవరైన మోక్షమును పొందగోరినచో, సజ్జనుడి జీవనంను అనుభవించ దలచినచో లేదా వారు శాశ్వతమైన జీవనంను కొనసాగించ దలచినచో వారు దైవం కొరకు తమ జీవితంను అంకితము చేయగలరు. అదే విధముగా నా జీవితం, నా మరణం, నా త్యాగాలు, నా ప్రార్థనలు అన్ని అల్లాహ్‌కే అంకితమనే స్థాయికి చేరు విధముగా ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. అందుకై చింతించ వలెను. మరియు హజ్రత్ ఇబ్రాహీం వలే వారి ఆత్మ కూడ అస్లమ్‌తు లిరబ్బిల్ ఆలమీన్ (అల్ బఖ్రా: 132) అని సాక్ష్యమియ్యవలెను.” అనగా నేను నా సంరక్షకునికి విధేయుడనైనాను. మరల ఇట్లనిరి: “ మానవుడు దైవభక్తిలో లీనము కానంత వరకు, దైవ స్మరణంలో లీనమై మరణంను పొందనంత వరకు అతడు నూతన జీవితమును పొందలేడు. కావున నాతో అనుబంధమును పెంచుకొన్న మీరందరు నేను నా జీవితంను దైవ మార్గములో అంకితము చేయడంను వీక్షిస్తున్నారు.” ఇదే జీవిత లక్ష్యం, ముఖ్యోద్దేశం. “ నా ఈ సాంప్రదాయమును మీలో ఎందరు అనుసరించుటకు ఆసక్తి చూపుచున్నారో, ఎందరు దైవ మార్గములో జీవితంను అంకితము చేయుటను ఘనతగా భావించుచున్నారో ఒక్కసారి మీరు కూడ ఆత్మ పరిశీలన చేసుకొనుము.”

( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 100. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున వాఖ్ఫీనే నౌ ఒక సాధారణ అహ్మదీయుని కన్న ఉన్నత స్థాయిని పొందుటకు ప్రయత్నించవలెను. ధార్మిక సేవ కొరకు కొందరు తమ జీవితమును అంకితము చేయుదురు, అందరు తమ జీవితమును అంకితము చేయలేరు. ఈ విషయమును కూడ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. “ మీలో ఒక వర్గం ధార్మిక విద్యను అభ్యసించుటకై తమను తాము అంకితము చేసుకోవలెను, ఆ తరువాత ప్రాపంచిక సాధనలో తలమునకలైన తమ వారికి ఆ విద్యను బోధించవలెను.” ప్రపంచిక కార్యములో నిమగ్నమై కూడ ధర్మమునకు, దైవభీతికి అధిక ప్రాధాన్యతను ఇవ్వమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సెలవిచ్చిరి.

( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 91. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

వాఖ్ఫీనే నౌ వారు తమ జీవనపు నిరాడంబర ప్రామాణికమును చాలా పెంచుకోవలెను. తమ త్యాగ ప్రామాణికములను కూడ పెంచుకోవలెను. మేము ఆర్థికముగా బలహీనంగా యున్నచో మా సోదర సోదరీమణులు తమను చిన్న చూపు చూచెదరని లేదా తల్లిదండ్రుల ఇతరులను చూసినట్లు తమవైపు శ్రద్ధ చూపరని భావించుకోకూడదు. జీవిత సమర్పికులు బలహీనులనే ఆలోచనలను ముందుగా తల్లిదండ్రులు ఆలోచించకూడదు. వారి దృష్టిలో జీవిత సమర్పికుల స్థాయి ఎంతో ఉన్నతమైనదిగా యుండవలెను. కాని జీవిత సమర్పికులు ఎల్లప్పుడు తమను తాము ప్రాపంచిక పరంగా తక్కువ స్థాయి గల వారిగానే భావించుకోవాలి.

వాఖ్ఫీనే నౌ తమ త్యాగ ప్రామాణికములను పెంచుకున్నట్లు తమ ప్రార్థనల ప్రామాణికమును కూడ పెంచుకోవలెను. తమ విశ్వసనీయత ప్రామాణికమును పెంచుకోవలెను. తమ తల్లిదండ్రుల ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు తమ ప్రతిభను, సామర్థ్యములను శక్తి మేరకు వినియోగించుటకు ప్రయత్నించవలెను. ధర్మ ఔన్నత్యము కొరకు సేవ చేయవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహించును. ఫలితము నొసంగకుండా వీడడు.

తమ ప్రతిజ్ఞలను విశ్వసనీయతతో పూర్తి చేయుట గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు వ్రాసిరి. “ఈ విషయం వలనే అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంను ప్రశంసించాడు. వ ఇబ్రాహిమల్లజి వఫ్ఫా (అన్నజమ్: 38) అనగా అతను చేసిన ప్రతిజ్ఞను పూర్తి చేసెను.”

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 234. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున ప్రతీజ్ఞలను పూర్తి చేయుట చిన్న విషయము కాదు. జీవిత సమర్పితుని ప్రతీజ్ఞను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బాధతప్త పదములను మనము విన్నాము. ఇది కూడ అలాంటి ప్రతీజ్ఞయే. ప్రతి వఖ్ఫే నౌ బాల బాలికలు తమ ప్రతీజ్ఞను పూర్తి చేసినచో ప్రపంచములో మనము ఒక గొప్ప విప్లవమునను సృష్టించగలము. కొందరు వఖ్ఫె నౌ దంపతులు నా వద్దకు వచ్చి, నేను వఖ్ఫెనౌ లో ఉన్నాను., నా శ్రీమతి వఖ్ఫెనౌలో ఉన్నది, మా పిల్లలు కూడ వఖ్ఫెనౌలో చేర్పించామని తెలుపుతుంటారు. కొందరిలో భార్య లేదా భర్త తమనుతాము వఖ్ఫె నౌలో ఉన్నట్లు పరిచయం చేసుకొంటు తమ పిల్లలను కూడ వఖ్ఫెనౌ పథకంలో చేర్పించినట్లు తెలుపుచుంటారు. ఇది చాలా ఘనకార్యమని మనము చెప్పుకోవచ్చును. కాని వారు తమ వఖ్ఫ్ సమయంలో చేసిన ప్రతిజ్ఞలను విశ్వసనీయతతో అమలు పర్చినప్పుడే వారి వలన జమాఅత్‌కు ప్రయోజనం చేకూరుతుందని మనము భావించవచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఆధారముగా విశ్వసనీయత అనే అంశంను గూర్చి మరొక చోట కూడ విపులీకరించడమైనది. వారు (అ) ఇట్లు తెల్పిరి: " దైవానుగ్రహం పొందుటకు చక్కని మార్గం అతని పట్ల నీవు విధేయతను ప్రదర్శింపుము." నిజాయితిని చూపుము, అల్లాహ్ తాలా పట్ల నిష్కల్మశమైన విధేయత చూపాలి. " హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం దైవానుగ్రహంను ఈ మార్గం ద్వారనే పొందెను. అందుకే అల్లాహ్ తాలా **ఇబ్రాహీమల్లజి వఫ్ఫా** (అన్నజుమ్: 38) అని ప్రకటించెను. అనగా ఇబ్రాహీం తన విధేయతను ప్రదర్శించి ఇబ్రాహీంగానే నిలిచాడు. దైవం పట్ల విధేయత, స్వచ్ఛత, సత్యతను ప్రదర్శించటం ఒక మరణంను ఆకాంక్షించును. అల్లాహ్ తాలాతో విశ్వసనీయత, స్వచ్ఛత, వినమ్రతతో వ్యవహరించుట ఒక మరణంను ఆశించును. మానవుడు ప్రపంచము, దాని ఆనందములను, ఆడంబరాలను వీడుటకు సిద్దము కాకుండా, అన్ని రకాల అవమానములను, ఇబ్బందులను అల్లాహ్ కొరకు భరించుటకు సిద్దము కానంత వరకు ఆ లక్షణము వెలువడదు. ఒక వృక్షము లేదా రాయిని పూజించుటయే విగ్రహారాధన కాదు. అల్లాహ్ తాలా సామీప్యము నుండి దూరం చేయు, అతనికెదురుగా నిలుచు ప్రతి వస్తువు విగ్రహమే. తనలో ఎన్నో విగ్రహాలను ఉన్నాకూడ మానవునికి అతడు విగ్రహారాధకుడనే విషయమే తెలియదు." నేటి కాలంలో కొందరికి సినిమాలు విగ్రహాలుగా నిలువగా, మరి కొందరికి ఇంటర్ నెట్ (అంతర్జాలము) విగ్రహముగా నిలిచినది. కొందరికి ప్రపంచ సాధనయే విగ్రహారాధన కాగా, మరి కొందరికి వారి తుచ్ఛ కోరికలే విగ్రహారాధనగా మారినవి. అందుకే మానవుడు తనలో ఎన్నో విగ్రహాలను ప్రతిష్ఠించుకొని, వాటిని కొలుస్తున్నాడు. కాని ఈ సత్యమును మానవుడు గుర్తించడం లేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెలుపడం జరిగినది. " అందుకే మానవుడు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో దైవంను ఆరాధించనంత వరకు, అతని మార్గములో ఇబ్బందులను ఎదుర్కోనంత వరకు, విశ్వసనీయత, స్వచ్ఛత ఏర్పడడం కష్టం. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలామునకు ఆ బిరుదు ఉచితముగానే లభించినదా? కాదు. తన కుమారున్ని త్యాగము చేయుటకు సిద్దమనప్పుడు **ఇబ్రాహీమల్లజి వఫ్ఫా** అనే వాణి వినిపించినది. అల్లాహ్ తాలా ఆచరణను వీక్షించును. ఆచరణతోనే సంతృప్తి పొందును. బాధలను ఎదుర్కొన్నప్పుడే ఆచరణ సాధ్యమగును." అనగా మానవుడు సత్కార్యములు చేయుటకు, దైవానుగ్రహమును పొందుటకు కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. అందుకోసం మానవుడు తననుతాను కష్టాలకు, బాధలకు గురి చేసుకోవలసి వస్తుంది. త్యాగాలు బాధలను కల్గించినను, కాని ఆ బాధలలో మానవుడు ఎల్లప్పుడు ఉండడు. " మానవుడు బాధలను ఎదుర్కొనుటకు సిద్దపడినచో అల్లాహ్ తాలా అతనిని బాధలకు గురి చేయదు............ ఇబ్రాహీం అలైహిస్సలాం దైవాదేశాను సారం తన కుమారుడిని బలి ఇచ్చుటకు సిద్దపడి ఏర్పాట్లన్ని చేయగానే అల్లాహ్ తాలా అతని కుమారుడిని రక్షించెను. అతడిని అగ్నికి ఆహుతి చేయగా అగ్ని అతనిని ఏమి చేయలేక పోయినది. దైవ ప్రీతి కొరకు బాధలను ఎదుర్కొనుటకు సిద్దపడినచో అతడే మిమ్ము బాధల నుండి కాపాడును."

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 429-430. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

అల్లాహ్ తాలా ప్రేమను ఆకర్షించుటకు ఈ ప్రమాణికము చాలా అవసరము. అతని శుభములు పొందుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ప్రమాణికమును మన ముందు ప్రవేశ పెట్టిరి. ఈ ప్రమాణికమునకు మనము చేరుకుంటామని వారు ఆశించిరి. ఈ ప్రమాణికమును వఖ్ఫె నౌ బాలబాలికలు గుర్తుంచుకోవలెను. త్యాగముల ఈ ప్రమాణికములను పొందనిదే తమ వఖ్ఫ్ ప్రకటణలు పునాది రహితమని జీవిత సమర్పితులు భావించవలెను.

మేము కెనడాకు వలస వచ్చినాము, మా కుమారుడు పాకిస్థాన్‌లో మురబ్బిగా లేకా జీవిత సమర్పికుడిగా ఉన్నాడు. కావున మీరు అతడిని ఇక్కడికి రప్పించగలరు. అతడు మావద్దకు వచ్చుటకు అతనిని ఈ దేశములోనే ఒక చోట నియమించ గలరని కొందరి తల్లులు అంటూ ఉంటారు. జమాఅత్ సేవకు అంకితము చేసిన పిదప మరల ఈ కోరికలు, ఆశలు ఎందుకు కల్గును?. కోరికలను అంతము చేసుకోవలెను. నేను ముందు తెల్పినట్లు వఖ్ఫె నౌ పథకంలో తమ పిల్లలను చేర్చు ఉద్దేశము జమాఅత్ సభ్యులలో రోజు రోజుకు బలపడుచున్నది. ఇది చాలా శుభ పరిణామము. ఈ ఆకాంక్షను దైవ ప్రీతిని పొందుటకు దృఢపర్చుకోవలెను గాని పరిస్థితులు మారగానే తమ ప్రతిజ్ఞలను బలహీన పర్చుకొనుటకు, తమ ప్రతిజ్ఞలకు భంగం కల్గించుటకు దృఢపర్చుకోరాదు.

దు:ఖము, బాధ అనుభవించనిదే త్యాగము అనబడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిరి. ఒకవేళ పరిస్థితులు అనుకూలించనిచో సహనం పాటించవలెను. ప్రత్యేకించి తమను తాము జమాఅత్ సేవకు అంకితం చేసుకున్న వారు లేక తమ పిల్లలను అంకితము చేసిన తల్లులు, వారి తల్లిదండ్రుల ప్రతిజ్ఞను అమలు చేయుదుమని స్వీకరించిన యువకులు ఇలాంటి పరిస్థితులలో సహనంను పాటించాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు మానవుడు దైవ ప్రీతి కొరకు త్యాగాలకు సిద్దపడినచో అల్లాహ్ తాలా వారికి తప్పక అనుగ్రహిస్తాడు. అల్లాహ్ తాలా ఎవరిని వృధాగా వదిలి వేయడు. అనంతముగా కరుణించును. వాఖ్ఫినులు, వారి తల్లిదండ్రులందరు వఖ్ఫ్ వాస్తవికతలను గుర్తించి తమ ప్రతిజ్ఞలను పూర్తి చేయుదురు గాకా!. తమ విశ్వసనీయత ప్రమాణికాలను ఉన్నత స్థాయికి చేర్చుదురు గాకా!.

కొన్ని నిర్వాహణ బాధ్యతలను గూర్చి, వఖ్ఫెనౌ ప్రణాళికను గూర్చి నేను సంక్షిప్తముగా మీముందు వివరించెదను. కొందరు ఈ విషయంపై ప్రశ్నిస్తున్నారు. కొందరు మీరు వఖ్ఫెనౌ పథకంలో చేరినందును మీకు ఒక ప్రత్యేక గుర్తింపు గలదని వారి మెదడులో ఆలోచనలను రేకెత్తిస్తున్నారు. వారు ప్రత్యేక గుర్తింపును కల్గిన విషయం వాస్తవమే అయినను వారి పట్ల ప్రత్యేకమైన ప్రవర్తనను చూపడం మాత్రం సాధ్యము కాదు. వాస్తవానికి వారు తమకు గల ప్రత్యేక గుర్తింపు వలన తమ త్యాగ స్ఫూర్తి ప్రమాణికములను ఉన్నత స్థాయికి చేర్చుకోవలెను. మీరు చాలా ప్రత్యేకత కల్గిన బాలలని కొందరు వఖ్ఫె నౌ బాలబాలికల మెదడులో ఆలోచనలు కల్పిస్తున్నారు. ఫలితముగా వారు తదుపరి కాలంలో కూడ తమ ఆలోచనలలో ప్రత్యేకముగానే మిగిలిపోతారు. ఇలాంటి ఆలోచనలు ఇక్కడి వారి మదిలో ఉన్నట్లు కూడ నాకు తెలిసినది. వారు వఖ్ఫ్ వాస్తవికతను విస్మరించి వఖ్ఫే నౌ టైటిల్‌ను తమ జీవిత లక్ష్యముగా భావించి మేము ప్రత్యేకమైన వారమని భావించెదరు.

కొందరు బాల బాలికలు మేము వఖ్ఫె నౌలో యున్నందున నాసిరాతుల్, లజ్నా మరియు అత్ఫాల్, ఖుద్దామ్ కార్యక్రమాలలో పాల్గొనవలసిన అవసరం లేదని ఆలోచించడం ప్రారంభించారు. మాది వేరు చేయబడిన శాఖయని వారు భావిస్తున్నచో అది కేవలం ఒక భ్రాంతియేనని వారు గుర్తుంచుకోవాలి. జమాఅత్ పదవి దారులు ఎవరైన, చివరికి జమాఅత్ అధ్యక్షుల వారైన వారి వయస్సు కనుగుణంగా వారు జమాఅత్ ఉప శాఖల సభ్యులుగానే పరిగణించ బడుతారు.

కావున వఖ్ఫెనౌ బాల బాలికలు వారి వారి వయస్సు కనుగుణంగా వారి వారి ఉపశాఖలకు సభ్యులనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. అంతేగాకా వారి వయస్సు కనుగుణంగా ఏర్పాటు చేసే జమాఅత్ కార్యక్రమాలలో వారు తప్పక పాల్గొనాలి. పాల్గొనని వారిని గూర్చి ఆయా శాఖలకు చెందిన బాధ్యత గల పదవిదారులు వారికి, వారి తల్లి దండ్రులకు నచ్చజెప్పగలరు. అయిన కూడ వారిలో మార్పు కనిపించనిచో వారు బాలలైనను, బాలికలైనను, యువకులైనను, యువతులైనను వఖ్ఫెనౌ పథకం నుండి తొలిగించబడుటకు చర్యలు తీసుకో బడును. కాని జమాఅత్ కార్యక్రమాలు, ఉప శాఖల కార్యక్రమాలు, వఖ్ఫెనౌ కార్యక్రమాలు ఒకదానికి ఒకటి పోటిపడునట్లుగా ఉండరాదు. వారు ఒక ప్రణాళిక బద్ధముగా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయాన్ని ఎల్లప్పుడు అందరు గుర్తుంచుకోగలరు.

నేను ముందుగా తెల్పినట్లు వఖ్ఫెనౌ బాలబాలికలు ప్రత్యేకతను కల్గియున్నప్పటికి వారు తమ ప్రత్యేకతను నిరూపించుకోవాలి. ఏ విధముగా నిరూపించుకోవాలి?. అల్లాహ్ తాలా అనుబంధములో వారు ముందున్నప్పుడే ప్రత్యేకత కల్గినవారనబడుదురు, వారిలో ఇతరుల కన్న అధిక దైవభీతి కల్గియున్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, వారి ప్రార్థన ప్రమాణికములు ఇతరుల కన్న ఉన్నతముగా ఉన్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, వారు ఫర్జ్ నమాజ్‌లతో పాటు నవాఫిల్ నమాజ్‌లు సల్పినప్పుడే ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, వారి సామాన్య ప్రవర్తనల ప్రామాణికములు చాలా ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, ప్రత్యేకత కల్గియుండుట అనునది ఒక చిహ్నము. వారి పలుకులు, వారి సంభాషణలు ఇతరుల కన్న ఉన్నతమైన మాధుర్యమును కల్గియున్నప్పుడు, ప్రత్యేక శిక్షణను పొంది, ఎట్టి పరిస్థితిలోనైన ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చు వ్యక్తి అని తెలిసినప్పుడే అతడు

ప్రత్యేకత కల్గిన వారని అనబడును. బాలికలు మరియు యువతులైనచో వారు తమ వస్త్ర ధారణ, ముసుగు ఇస్లాం బోధనకు అనుగుణంగా సరైన విధముగా ఉన్నప్పుడు మరియు వారిని చూసు వారు వీరు ఈ పాశ్చాత్య దేశములో ఉన్నను వీరి వస్త్ర ధారణ, ముసుగు అసాధారణముగా యున్నవని కొనియాడినప్పుడు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. బాలురైనచో తమ చూపును సిగ్గుతో క్రిందికి మరల్చుచు నడుచు కున్నప్పుడు వారు ప్రత్యేకత కల్గిన వారన బడుదురు, వారు ఇంటర్నెట్ మరియు ఇతర మాధ్యామాల ద్వారా వ్యర్ధ కార్యక్రమాలను తిలకించకుండా ఆధ్యాత్మిక బోధను అభ్యసించుటకు సమయంను వెచ్చించినప్పుడు వారు ప్రత్యేకులుగా భావించబడుదురు. బాలురు తమ రూపు రేఖలు ఇతరుల కన్న సహజంగా, ఆకర్షణీయంగా ఉన్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. వఖ్ఫెనౌ బాల బాలికలు ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణమును చేస్తూ, ఆ గ్రంధ ఆదేశాలను తూచ తప్పక పాటించినప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. ఉపశాఖల, జమాఅత్ కార్యక్రమాలలో క్రమం తప్పకుండా ఇతరుల కన్న అధికముగా పాల్గొన్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. తల్లి దండ్రులతో సత్ప్రవర్తనగా నడుచుకొంటు, వారి కొరకు దుఆలు చేయుచు వారి సోదర సోదరీమణుల కన్న ముందంజలో ఉన్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారన బడుదురు. వివాహ సమయాలలో యువతీ యువకులు ప్రాపంచిక విషయాలకు ప్రాధాన్యత నిచ్చుటకు బదులు ఆధ్యాత్మిక విషయాలకు ప్రాధాన్యత నిచ్చినప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. అంతేగాకా వారు తమ వివాహ బంధమును కొనసాగించుటకు పూర్తిగా ప్రయత్నిస్తు మేము కేవలం ధార్మిక బోధనాను సారమే మా బంధమును కొనసాగిస్తున్నామని తెల్పుకున్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారన బడుదురు. వారిలో ఇతరుల కన్న అధిక సహన శక్తి కల్గి యుండి, జగడము, పీడనము, కలహముల సమయమున వాటి నుండి దూరముంటు సంధి కుదుర్చుకొను వారైనప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. ప్రచార కార్యక్రమాలలో ఇతరుల కన్న ముందుకు వచ్చి ఆ బాధ్యతను నెరవేర్చినప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారన బడుదురు. ఖిలాఫత్ పట్ల విధేయతను పాటిస్తూ, ఖలీఫా గారి ఆదేశాలను పాటించుటకు ముందంజలో యున్నప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారన బడుదురు, ఇతరుల కన్న అధిక ఓర్పును కల్గి, అధికముగా త్యాగాలు చేసినప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, నిరాడంబరతలో, నిస్వార్ధములో ముందుండి గర్వము, అసహనమునకు వ్యతిరేకముగా పోరాడు వారైనప్పుడే వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు, మార్గదర్శనము పొందుటకు ఎం.టి.ఏ ద్వారా నా జుమా ప్రసంగమును వినువారు, నా ప్రతి కార్యమును తిలకించు వారు చాలా ప్రత్యేక కల్గిన వారన బడుదురు.

పై విషయాలన్నింటితో పాటు అల్లాహ్ తాలా ప్రీతిని పొందు కార్యములను నెరవేర్చుచు, అల్లాహ్ తాలా క్రోధమునకు కారణమగు కార్యముల నుండి దూరమున్నచో నిశ్చయముగా వారు ప్రత్యేకత కల్గిన వారనబడుదురు. ఆలా కానిచో ఇతరులకు మీకు ఎలాంటి భేదము లేదని గ్రహించాలి. ఈ విషయాలను తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలి. ఈ తరహాలో తమ పిల్లలను తీర్చి దిద్దవలెను. నేడు ప్రపంచములో విప్లవమును సృషించుటకు అల్లాహ్ తాలా ఈ ప్రత్యేకతలు కల్గి యున్న మిమ్ములను ఎన్నుకొనెను. అలా తీర్చి దిద్దనిచో, ప్రపంచము వారి నడవడికను చూడుటకు ఇష్టపడనిచో వారు ప్రత్యేకత కల్గిన వారుగా గుర్తించబడరు. పైగా వారు తమ ప్రతిజ్ఞలను పూర్తి చేయని వారిగా, తమ ప్రమాణాలను నెరవేర్చని వారిగా అల్లాహ్ దృష్టిలో నిలిచి పోవుదురు.

సంస్కరణ గల ఈ కాలంలో తమ పిల్లలను ఈ విధముగా స్పెషల్‌గా తీర్చి దిద్దుట తల్లిదండ్రుల బాధ్యత. యవ్వనంలోకి అడుగిడిన తరువాత వాఖ్ఫేనే నౌ ఈ ప్రామాణికములను తమలో కల్గి యుండవలెను.

నేను ముందు తెల్పినట్లుగా ప్రాపంచిక విద్య నభ్యసిస్తున్న తరుణంలో స్వీయ నిర్ణయాలు తీసుకోకుండా మేము ఏ కోర్సులను ఎంచుకోవాలని జమాఅత్ పదవి దారులను అడిగి తెలుసుకోండి. కోర్సులను ఎంచుకొనుటకు ముందు వఖ్ఫెనౌ బాలురు జామియాలో ప్రవేశం పొంది ముబల్లిఘ్ లేదా మురబ్బి అవుటకు మొదటి ప్రాధాన్యత నివ్వవలెనని నేను గతంలోనే తెల్పినాను. నేటి కాలంలో మురబ్బి మరియు ముబల్లిఘ్‌లు మన జమాఅత్‌కు చాలా అవసరం. అల్లాహ్ తాలా అనుగ్రహంతో ప్రపంచములో మన జమాఅత్‌లు రోజు రోజుకు విస్తరిస్తున్నాయి. కేవలం గతంలో జమాఅత్‌లు ఉన్న దేశాలలోనే కాకుండా నూతన దేశాలలో కూడ చాలా వేగంగా జమాఅత్‌లు ఏర్పడు చున్నాయి. కావున మనకు అనేక దేశాలలో సేవలందించుటకు మురబ్బిలు, ముబల్లిఘ్‌లు అధిక సంఖ్యలో కావలెను. అంతేగాకా మన హాస్పటల్స్‌లో సేవలందించుటకు డాక్టర్లు కావలెను. ఖాదియాన్‌లో, పాకిస్తాన్‌లో, ప్రత్యేకించి రబ్వాలో అనేక విభాగాలలో నైపుణ్యత కల్గిన డాక్టర్లు కావలెను. వీరందరిని ఈ ఒక్క దేశం నుండే సిద్ధము చేయలేము. కావున నా జుమా ప్రసంగమును వినుచున్న ప్రపంచ అహ్మదీయులు, వఖ్ఫెనౌ బాల బాలికలు ఈ అంశాల వైపు శ్రద్ధను కనబర్చవలెను. మన వద్ద నైపుణ్యత కల్గిన డాక్టర్ల కొరత ఎక్కువగా ఉన్నందున నైపుణ్యత కల్గిన డాక్టర్లు తమను తాము అంకితము చేసుకోగలరు. ఆఫ్రికాలో సాధారణ డాక్టర్లతో పాటు ప్రావీణ్యం గల డాక్టర్ల కొరత చాలా అధికముగా ఉన్నది. ఈ సంవత్సరము గోయిటా మాలాలో ఒక నూతన హాస్పటల్‌ను నిర్మించడం జరుగుతుంది. అక్కడికి కెనడా డాక్టర్లు కూడ వెళ్ళవచ్చును. రాబోవు కాలంలో ఈ డాక్టర్ల అవసరం అధికముగా ఉండును. అదే విధముగా ఇండోనేషియాలో కూడ అవసరం ఉండును. జమాఅత్ వృద్ధి చెందుచున్న కొలది ఈ అవసరం మరింత పెరుగును. అందుకే తమ తమ దేశాలలో ఉన్నత విద్యనభ్యసించి, ప్రావీణ్యతను సాదించి, డాక్టర్లుగా గుర్తింపు తెచ్చుకున్న వఖ్ఫె నౌ యువతి యువకులు ఈ సేవలకై తమను తాము అంకితము చేసుకొనుము. వారికి అనుకూలంగా ఉన్న దేశాలలో వారు సేవలందించ గలరు. కనీసం తమను తాము అంకితం చేసుకున్నచో జమాఅత్ వారిని ఆయా దేశాలలో వారిని సేవలకు నియమిస్తుంది. అదే విధముగా స్కూల్‌లో పాఠాలు బోధించుటకు ఉపాధ్యాయులు కూడ అవసరం. ఇందుకు వఖ్ఫె నౌ యువతీ యువకుల ఆవశ్యకత ఉన్నందున వారు సిద్ధముగా ఉండవలెను. అదే విధముగా మస్జిద్, మిషన్ హౌజ్, స్కూల్స్, హాస్పటల్స్ మొ॥ వాటిని ఒక ప్రణాళిక బద్ధముగా, తక్కువ ఖర్చుతో ఎక్కువ నిర్మాణాలను చేపట్టుచూ, జమాఅత్ ధనమును కాపాడుటకు ప్రావీణ్యత గల ఇంజనీర్లు, ఆర్కిటెక్చరులు కూడ కావలెను. నేటి కాలంలో ఈ శాఖలలో సేవలందించుటకు సేవలకుల అవసరం గలదు. రాబోవు కాలంలో మారుచున్న విధానాలకు అనుగుణంగా ఇతర సేవలకు కూడ సేవలకుల అవసరం తప్పక ఉండును.

కొందరు వఖ్ఫెనౌ బాల బాలికలకు ఇతర విభాగపు విద్యవైపు ఆసక్తి ఉండవచ్చును. వారు నా నుండి అనుమతి కోరినప్పుడు వారి కుతూహలంను గుర్తించి వారికి నేను అనుమతిని కూడ ఇస్తాను. కాని నేను విద్యార్ధులకు తెలుపునది ఏమనగా వారు అధికముగా సామాన్య శాస్త్రపు అనేక విభాగాలలో పరిశోధనల వైపు శ్రద్ధ చూపుము. ఇందుకై సామాన్య విద్యార్థులు, వఖ్ఫెనౌ విద్యార్థులు అందరు అర్హులే. సామాన్య శాస్త్ర విభాగాలలో పరిశోధనలు జరిపి జమాఅత్ శాస్త్ర వేత్తలుగా గొప్ప గుర్తింపును సాధించండి. ఫలితముగా ధార్మిక విద్యను బోధించుటకు జమాఅత్ బోధకుల అవసరం ప్రపంచమునకు ఉన్నట్లే, ప్రాపంచిక విద్యను బోధించుటకు కూడ జమాఅత్ శాస్త్ర వేత్తల అవసరం ప్రపంచమునకు ఉండును. అట్టి పరిస్థితులలో వఖ్ఫె నౌ వారు బాహ్యముగా ప్రాపంచిక సేవ చేయుచున్నను వారు తమ విజ్ఞానం, వివేకం ద్వారా ఏకేశ్వరోపాసాన స్థాపనకు ప్రపంచములో పాటుపడినట్లగును. ఈ విధముగా వారు ప్రపంచములో ఇస్లాం ధర్మమును వ్యాపింప జేసిన వారగుదురు.

అదే విధముగా వఖ్ఫెనౌ వారు ఇతర విభాగాలకు చెందిన విద్యను కూడ అభ్యసించవచ్చును. కాని మేమందరం వఖ్ఫెనౌ కు చెందిన వారము, ఏ సమయంలోనైన మమ్ము ప్రాపంచిక సేవలను వీడి ధార్మిక సేవకు పిలువ వచ్చును,

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్తూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

అప్పుడు ఎలాంటి వాదోపవాదాలు చేయకుండా, సాకులను వెతుకకుండా ధార్మిక సేవలో తప్పక పాల్గొందును అనే ప్రాథమిక లక్ష్యంను అందరు గుర్తుంచుకోవాలి.

వఖ్ఫెనౌ వారు గర్తుంచుకోవలసిన మరో ముఖ్యమైన విషయం ఏమిటనగా వారికి ప్రాపంచిక వ్యాపారాలు చేయుటకు అనుమతి లభించును. కాని వారి వ్యాపార లావాదేవీలు అల్లాహ్ ఆరాధన నుండి, ధార్మిక విద్య నభ్యసించుట నుండి, ధార్మిక సేవల నుండి దూరం చేయకూడనివై ఉండాలి. అంతేగాకా వారి ప్రాథమిక లక్ష్యం ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చుటలో ఉన్నత స్థాయిని చేరుకోవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల పఠనము ప్రతి వఖ్ఫె నౌ దిన చర్య కావలెను. వఖ్ఫె నౌ విభాగము వారు 21 సంవత్సరముల వయస్సు వరకు ఒక పాఠ్యాంశమును రూపొందించారు. దాని ప్రకారం అందరు అమలు చేయాలి. 21 సంవత్సరాలకు పై బడిన వారు స్వయంగా ధార్మిక పుస్తక పఠనములు చేయవలెను.

మీరు ఆచరణ్మాతకంగా కాకుండా కేవలం ఒట్టి మాటలతో ప్రయత్నించినచో మీ పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపదని నేను వఖ్ఫెనౌ బాల బాలికల తల్లిదండ్రులకు తెలుపుచున్నాను. నమాజ్ సల్పుటలో, పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయడం, చేయించడంలో, ఉన్నత ప్రవర్తనలను ప్రదర్శించుటలో తమ పిల్లలకు తల్లి దండ్రులు ఆదర్శవంతముగా నిలువవలెను. అంతేగాకా ధార్మిక విద్య నభ్యసించుట వైపు తమ పిల్లల శ్రద్ధను మళ్లించవలెను. అసత్యము, అపహాస్యము నుండి దూరముండ వలెను. ఒక పదవి దారునితో బాధ కల్గినపుడు జమాఅత్ వ్యవస్థ మరియు పదవి దారులకు వ్యతిరేకముగా గృహములలో చర్చించుకోకూడదు. ఎం.టి.ఏ ద్వారా నా జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా వినవలెను. ఈ విషయాలు కేవలం వఖ్ఫె నౌ బాలబాలికల తల్లిదండ్రులకే తెలుపడం లేదు. తమ సంతానము జమాఅత్ వ్యవస్థతో ముడిపడి యుండాలని భావించే ప్రతి అహ్మదీ తల్లి దండ్రులకు తెలుపుచున్నాను. తమ గృహాలను అహ్మదీ గృహాలుగా మార్చుకొనుము. ప్రాపంచీకుల గృహములుగా మార్చకుము. అలా కానిచో భావితరాలు ప్రాపంచిక సాధనలో తలమునకలై అహ్మదియ్యత్ నుండి దూరమవడమే గాకా అల్లాహ్ నుండి కూడ దూరమవుతు, తమ ఇహ, పర లోకములను రెండింటిని నాశనము చేసుకొన్న వారగుదురు.

వఖ్ఫె నౌ బాల బాలికలు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహమును, దైవభీతిని పొందడమే గాకుండా వారి కుటుంబ సభ్యుల, బందు మిత్రుల ఆచరణల దుష్పరిమాణాల నుండి కూడ అల్లాహ్ తాలా కాపాడును గాక!. అంతేగాక ప్రతి అహ్మదీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన అహ్మదీయుని వలె మారును గాక!. తద్వారా ప్రపంచములో అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం జెండాను ఎగరవేయు దృశ్యంను మనమందరం త్వరలోనే చూచు భాగ్యమును కూడ కల్పించును గాక! (ఆమీన్).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట మనందరిని ఉద్దేశించి ఇలా ఉపదేశించిరి: " మానవుడు ఒకటి రెండు సత్కార్యములు చేసి దేవున్ని సంతృప్తి పరిచానను కుంటాడు. వాస్తవానికి అది సాధ్యము కాదు. విధేయతను చూపడం చాలా కష్టమైన పని. అనుచర సమాజం చూపిన విధేయతయే అసలైన విధేయత. ..... విధేయతను ప్రదర్శించడం తేలికేనా?. సంపూర్ణ విధేయతను ప్రదర్శించని వ్యక్తి ఈ జమాఅత్‌ను తలవంపులు తెచ్చును. ఆదేశము ఒకటి కాదు, అనేక ఆదేశాలు గలవు. స్వర్గమునకు ఎన్నో ద్వారాలు ఉన్నట్లు, ఒకరు ఒక ద్వారము నుండి ప్రవేశించినచో మరొకరు మరో ద్వారము నుండి ప్రవేశించెదరు. అదే విధముగా నరకంనకు కూడ ఎన్నో ద్వారములు గలవు. కావున మీరు ఒక నరక ద్వారమును మూసివేసుకొని మరో ద్వారము గుండా ప్రవేశించు వారు కాకూడదు."

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 73-74. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరల ఇట్లు తెల్పిరి: " మానవుడు కేవలం బైఅత్ చేసి ఈ జమాఅత్ సత్యమైనదని నమ్మినచో సంపూర్ణ విశ్వాసుడు కాలేడు. ఈ విశ్వాసానికే అతనికి శుభములు చేకూరవు........ ఆచరించకుండా కేవలం విశ్వసించి నంత మాత్రమునే అల్లాహ్ సంతోషము చెందడు. ఈ జమాఅత్‌లో చేరినందుకు సత్పరుషుడిగా, దైవ భక్తుడిగా మారుటకు ప్రయత్నించుము. అన్ని చెడుల నుండి రక్షించుకొనుము. నాలుకను మృదువుగా మలుచుకొనుము, క్షమాపణలను వేడుకొనుటను అలవర్చుకొనుము. ప్రార్ధనలలో దుఆలు చేయుము."

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

అల్లాహ్ తాలా మనందరికి ఈ ఉపదేశాలను అనుసరించు భాగ్యమును కల్పించును గాక!, మనము మన సంతానము సత్కార్యములను, దైవభక్తిని పెంచుకొను వారమగుదుము గాక!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును పూర్తి చేయు భాగ్యమును ప్రసాదించును గాకా!. (ఆమీన్).

(8 పేజి తరువాత)

సంఘము ప్రపంచ మానవులందరి కొరకు శాంతి, సామరస్య అన్వేషణలో గలదు. సంభాషణలకు ఒక వేదికను ఏర్పాటు చేయుచున్నది. తదుకు రాజకీయంగా కూడ వారీ సమస్యను గొప్పగా ప్రవేశపెట్టుచున్నారు".

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

3.ఫ్రాన్స్ యూనివర్సిటి ప్రొఫెసర్ Mr. Macro Tiani ఇట్లనిరి.

"హుజూర్ నాయకత్వములో యూరోపియన్ పార్లమెంట్‌లో జరిగిన సమావేశములో పాల్గొనుట నా అదృష్టము. నేనిక్కడ ఒక నిజమైన శాంతి, మానవ హక్కుల గొప్ప నాయకుడు, ధార్మిక స్వాతంత్ర్య మార్గదర్శి ఆధ్వర్యములో నున్నుడుట నాకు గౌరవము, గర్వ కారణమైనది. శాంతి, పరస్పర సంబంధముల గొప్ప నాయకునితో నేను సమావేశమగుట నాకు గర్వ కారణము. "ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని" అను నినాదము అత్యంత శక్తివంతమైనది, శాంతికి మూలము".

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

గౌ॥ పాఠకులారా! శాంతినిచ్చు ఇస్లాం ఈ బోధనను, అంతర్జాతీయఅహ్మదియ్యా ముస్లిం సంస్థ అధినేత సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యద హుల్లాహు తఆలా హృదయపూర్వక ఈ పిలుపును ప్రపంచ జాతులు తిరస్కరించి, విస్మరించినచో ఫలితముగా వారికి మరెక్కడ శాంతి లభించదు. భయంకర, అతి వినాశనమును తప్పక ఎదుర్కోవలసి వచ్చును. అహ్మదియ్యా సంస్థ స్థాపకులు, శాంతి సుపుత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్ది అలైహిస్సలాం ప్రపంచమును ఇట్లు హెచరించిరి.

صدق سے میری طرف آؤ اِسی میں خیر ہے
ہیں درندے ہر طرف مَیں عافیت کا ہوں حصار

అనగా సత్యముతో నా వైపు రమ్ము. నలు వైపుల మృగములున్నవి. నేనే రక్షణ నిలయమును.

మరల ఇట్లనిరి.

"ఓ యూరప్ నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ దీవులలో నివసించువారు! ఏ కల్పిత దేవుడు మిమ్ములను రక్షించలేడు. నగరములను నేలమట్టమగుచు చూచున్నాను. జనావాసములను నిర్మానుష్యమగు చున్నట్లు పొందుచున్నాను. ఆ ఏకైక దేవుడు ఒక కాలము వరకు మౌనము పాటించెను. నీచమైన పనులు అతని కనుల ముందు చేయబడినవి. కానిప్పుడు అతడు ప్రకోపముతో తన ముఖమును చూపును. ఆ సమయము దూరము లేదని విను వాడు వినుము. దైవ శాంతి నీడన అందరిని ఏకము చేయుటకు నేను కృషి చేసితిని. కాని దైవ నిర్ణయ ప్రతులు కూడ పూర్తి కావలసియుండెను. నేను నిజముగా చెప్పుచున్నాను. ఈ దేశ సంక్షోభము సమీపించుచున్నది. నూహ్ కాలము మీ కనుల ముందుకు వచ్చును. లూత్ భూభాగ సంఘటనను మీ కనులు స్వయముగా తిలకించును. దేవుడు ప్రకోపమును నిదానముగా చూపును. కనుక క్షమించబడుటకు మీరు పశ్చత్తాపపడుము. దేవుడిని వదిలిని వాడు మానవుడు కాదు ఒక కీటకము. అతనితో భయపడని వాడు సజీవుడు కాదు నిర్జీవుడు".

(హఖీఖతుల్ వహి పుట 257)

وَآخِرُ دَعْوٰنَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 01 Dec 2016 Issue No.39

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

# ప్రపంచ శాంతి - ఇస్లాం

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసములను అనుసరించి, (చివరి భాగం)**

గౌ॥ పాఠకులారా! సదా అన్యాయమే అశాంతికి కారణమగును. ఒక దేశము అన్ని హద్దులను దాటి ఇతర దేశముల వనరులను ఆక్రమించినచో మిగతా దేశములు ఈ దౌర్జన్యమును నిరోధించుటకు చర్యలు చేపట్టవలెను. ఇటువంటి చర్యలు సదా న్యాయముతో చేయవలెను. ఇటువంటి ఆచరణీయ చర్యల గురించి ఇస్లాం మనకిట్లు మార్గదర్శనము చేయును.

అనగా విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కోట్లాడుము.

(అల్‌హుజరాత్:10)

మానవుని సహజ గుణము, ప్రకృతి అనుసారము ఇస్లాం ఇట్లు బోధించును. ఒక జాతి రెండు వర్గములు, రెండు జాతులు లేదా రెండు దేశముల మధ్య పరస్పరము యుద్ధము సంభవించినప్పుడు సంధి కొరకు ఒక పరిష్కార సమితి లేదా సెక్యూరిటి కౌన్సిల్ వుండవలెను. అది నోటి మాటలే కాక క్రూరున్ని నివారించి బాధితునికి సహాయమందించవలెను. ఎవడేని ఈ కౌన్సిల్ నిర్ణయమును నిరాకరించినచో VITO చేసినచో అతడు తన మొండి తనము వీడునంత వరకు కౌన్సిల్ మిగతా సభ్యులందరు ఏకమై అతనికి వ్యతిరేకముగా పోరాడవలెను. ఇదే సరైన ఇస్లామ్ లీగ్ ఆఫ్ నేషన్స్ ప్రతిరూపము. ఈ సిద్ధాంతమును విస్మరించినందుకే ప్రస్తుత U.N.O ఐక్య రాజ్య సమితి తన నిర్ణయములను అమలు చేయించుటలో కొన్ని సందర్భాలలో విఫలమగచున్నది. బలమైన దేశములు, జాతులు బలహీన దేశములు, జాతుల హక్కులను కాలరాయుచున్నవి. శాంతి స్థాపనకు ఇస్లాం బోధనలను ఆచరించనంత వరకు ప్రపంచములో స్వయముగా రూపొందించిన ఈ సిద్ధాతంముల ద్వారా శాంతి ఏర్పడదు. ఇస్లాం సిద్ధాంతములను వీడిన ఫలితమే ఇరాక్ వినాశనము, లీబియా రక్తసిక్త విప్లవము, సీరియా రక్తపాత అల్లర్లు, ఈజిప్ట్ ప్రస్తుత సంక్షోభ రూపంలో వెలువడుచున్నది. సరైన సమయంలో ఈ పరిస్థితులను అదుపు చేయనిచో నిశ్చయముగా ఇవి మూడవ ప్రపంచ యుద్ధమునకు సంకేతమగును. ఈ ప్రమాదములను గమనించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి మిస్టర్ బిన్యామీన్ నితిన్‌యాహు, కెనడా ప్రధాన మంత్రి మిస్టర్ స్టీఫెన్ హోర్బర్, ఇస్లాం ప్రజా స్వామ్య ఈరాన్ అధ్యక్షుడు గౌ॥ మహ్మూద్ అహ్మద్ నజాదీ, సవూది అరబ్ రాజు మిస్టర్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ అస్సవూద్, అమెరికా అధ్యక్షుడు గౌ॥ బరాక్ ఒబామా పేరున సదుద్దేశముతో ఉత్తరములు వ్రాసి దిగజారుచున్న ప్రస్తుత ప్రపంచ శాంతి స్థితి, అణు శక్తి యుద్ధ భయంకర నీడ నుండి రక్షణ పొందుటకు పరస్పరము సంభాషణల ద్వారా శాంతి, న్యాయ స్థాపనకు కృషి చేయవలెనని హృదయపూర్వకముగా కోరిరి. ఏదో రకంగా ఇటువంటి యుద్ధము మొదలైనచో అది మానవుల ప్రాణాలను కోల్పోవు నిరంతర దృశ్యమగును. వికలాంగులుగా, అంగవైకల్యముతో జన్మించు భావి తరాలు కూడ ఈ యుద్ధముతో బాధపడును. నా దృష్టిలో ఇటువంటి స్థితిలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును వినాశనము నుండి రక్షించుటకు నిశ్చయముగా ప్రయత్నము చేయవలసిన అవసరమున్నదని హుజూర్ తెలిపిరి. అందరి సృష్టికర్త అయిన దేవున్ని మానవ జాతి వెంటనే గుర్తించవలసిన అవసరము గలదు. మానవ జాతి మనుగడకు అతడే మూలము. వాస్తవానికి ఈ ప్రపంచము తనంతట తానే వినాశనము వైపు పయనించుచున్నది. శాంతి స్థాపనలో మనము విఫలమైనను యుద్ధ మేఘాలు కొన్ని చిన్న దేశాల వరకే పరిమితమగునను అపోహను మనము తొలగించుకోవలసిన అవసరమున్నది. యదార్థమేమనగా ఈ యుద్ధము ఆసియాలోని పేద దేశముల నుండి వెలువడి యూరప్, అమెరికాను కూడ కబలించును. ఈ విషయములో మరింత సమాచారము కొరకు "WORLD CRISIS AND THE PATHWAY TO PEACE" ను స్వయముగా చదవవచ్చును. తమ మిత్రులను చదువుటకు తప్పక ప్రోత్సహించుము. హుజూర్ ఈ ప్రసంగములు ప్రపంచ శాంతి పట్ల వారి హృదయకాంక్ష, కోరికలకు దర్పణం. ఎంతో విప్లవాత్మకమైనందున వినిన ప్రతి ఒక్కడు తప్పక ప్రభావితమయ్యెను.

బ్రెసిల్స్ (బెల్జియమ్)లో నిర్వహించిన యూరోపియన్ పార్లమెంట్‌లో ప్రసంగము సందర్భమున వివిధ సభ్యులు తమ అభిప్రాయములను తెలిపిరి. వారిలోని ముగ్గురి అభిప్రాయాలను మాత్రమే నేను వెల్లడింతును.

1. జెనీవా (స్విట్జర్‌ల్యాండ్) ఇంటర్‌ఫెయిత్ అంటర్నేషనల్ ప్రతినిధి స్వచ్ఛంద సంస్థ Feed a Family వ్యవస్థాపక అధ్యక్షుడు Bishop Dr. Amen Haward ఇట్లనిరి.

"ఈ వ్యక్తి మాంత్రికుడు కాదు కాని అతని పదములు మంత్రముగా ప్రభావము చేయును. నిదానంగా మాట్లాడినా అతని నోట వెలువడిన పదములు అనంత శక్తి, వైభవము, ప్రభావము కలిగినవి. నా జీవితములో ఇంతటి ధైర్యశాలి వ్యక్తి నేనెప్పుడు చూడలేదు. వారి వంటి ముగ్గురు వ్యక్తులు ఈ ప్రపంచమునకు లభించినచో నెలలో కాదు కొద్ది రోజులలోనే ప్రపంచములో శాంతి గురించి విప్లవము ఏర్పడును. ఈ ప్రపంచము శాంతి, సోదరభావమునకు నిలయము కావచ్చును. గతంలో ఇస్లాం గురించి నేను సదభిప్రాయము కలిగి లేకుంటిని. కాని ఇప్పుడు ఇస్లాం గురించి నా అభిప్రాయమును హుజూర్ ప్రసంగము పూర్తిగా మార్చి వేసినది."

**(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)**

2. 30 కంటే అధిక పుస్తకముల రచయిత మాల్టా ప్రొఫెసర్ Arnold Cassola ఇట్లనిరి.

"ప్రపంచ శాంతి స్థాపనకు స్పష్టమైన ప్రతిరూపం ఖలీఫా (అయ్యదహుల్లాహు తఆలా) ఉపన్యాసము. వాస్తవానికి అహ్మదియ్య

**( 7 వ పేజిలో చదువగలరు )**




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz